బాలికలకేదీ.. ఆత్మరక్షణ

- ప్రమాదాలను అధిగమించేందుకు లేని శిక్షణ
- సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలు పెట్టాలని వేడుకోలు



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులకు నేర్పిస్తున్న కరాటే (ఫైల్)

రామచంద్రపురం రూరల్: మహిళలపై ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థినులపై నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతున్న లైంగిక దాడులు మీడియాల ద్వారా తరచుగా వింటున్నాం. ఇలాంటి వార్తలు వింటున్నప్పుడు, చూస్తున్నప్పుడు ఏమీ చేయ లేమా అనే నిర్వేదం మనల్ని వెంటాడుతుంది. దీనికి బాలికలకు ఆత్మరక్షణ విద్య నేర్పడం వల్ల చాలా వరకు ప్రయోజనం ఉంటుందని భావించిన కేంద్ర ప్రభుత్వం గతంలో రాణీ లక్ష్మీబాయి ఆత్మ రక్షణా ప్రశిక్షణ్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠ శాలల్లో అమలు చేసింది. ఈ శిక్షణతో బాలికల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ప్రమాదాలను ఎదుర్కొనే సామర్థ్యం వారిలో పెరుగుతుందని విద్యావేత్తలు అంటున్నారు. ఈ పథకం తిరిగి అమలు చేయాలని కరాటే, కుంగ్‌ఫూ, తైక్వాండో, కర్ర సాము లాంటి ఆత్మరక్షణ విద్యలు నేర్పించడం ద్వారా వారిలో ధైర్యాన్ని, సమస్యలను ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని పెంచాలని విద్యార్థినుల తల్లి దండ్రులు కోరుతున్నారు.

రామచంద్రపురం, మండపేట నియోజకవ ర్గాల పరిధిలో 324 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఆ పాఠశాలల్లో 12,117 మంది బాలికలు విద్య అభ్యసిస్తున్నారు. గతంలో ప్రతి పాఠశాల లోనూ వారానికి మూడు తరగతులు చొప్పున నెలలో 12 శిక్షణ తరగతులు నిర్వహించేవారు. ప్రస్తుతం అదే పద్ధతిలో ఈ పథకాన్ని తిరిగి ప్రారం భించాలని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మండలం	ప్రభుత్వ పాఠశాలలు	చదువుతున్న విద్యార్థినులు
రామచంద్రపురం	84	3352
కె.గంగవరం	76	2140
కాజులూరు	78	2320
రాయవరం	46	1724
మండపేట	67	3217
కపిలేశ్వరపురం	51	1684

విద్యార్థినులకు ఉపయుక్తం



అత్మరక్షణ విద్యలు నేర్పడం వల్ల విద్యార్థినులకు చాలా ఉపయుక్తంగా ఉంటుంది. వారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంటూ కొంత వరకు అవగాహన పెంచుతున్నా అనుకోకుండా ఏవైనా అవాంఛనీయ పరిస్థితులు ఎదురైతే కరాటే వంటి విద్యల వల్ల తమను తాము కాపడుకునే తెగువ, సామర్థ్యం వారికి పెరుగుతాయి.

– పి.సుందరి, ప్రధానోపాధ్యాయిని, జెడ్పీ హైస్కూల్, హసన్‌బాద

కరాటే క్లాసులు ఉంటే బావుంటుంది



మాకూ కరాటే నేర్చుకోవాలని ఉంటుంది. స్కూల్లోనే నేరి ్పతే బావుంటుంది. కరాటే నేర్చుకునే కొంత మంది ఫ్రెండ్స్ కరాటే పోటీలకు వెళ్లి పతకాలు సాధిస్తుంటే మాకూ పోటీ లకు వెళ్లాలని పతకాలు సాధించాలని అనిపిస్తుంది. కరాటే మా స్కూల్లో కూడా కచ్చితంగా నేర్పించాలని కోరుకుంటున్నాం.

– వి.హారిక, జెడ్పీ హైస్కూల్, ద్రాక్షారామ

క్లుప్తంగా

ప్రశాంతంగా 'నాస్' పరీక్ష



లొల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో నాస్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

రాయవరం: మండలంలో బుధవారం నిర్వహించిన నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే (నాస్) పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. రాయవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు, మండల పరిషత్ మెయిన్ ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి, సాయితేజా విద్యానికేతన్‌లో 3, 6 తరగతులు, లొల్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠ శాలలో 6వ తరగతి, సర్వారాయ షుగర్స్ ప్రాథమికోన్నత పాఠశాలలో 3,6 తరగతుల విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. మండలం లో 173 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహిం చడం లక్ష్యంగా, 166 మంది పరీక్షకు హాజ రయ్యారు. 3వ తరగతి 30, 6వ తరగతి 68, 9వ తరగతి నుంచి 68 మంది విద్యార్థులు పరీ క్షకు హాజరయ్యారు. నాస్ పరీక్షను మండల విద్యాశాఖ అధికారులు పి.రామలక్ష్మణమూర్తి, వై.సూర్యనారాయణలు పర్యవేక్షించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కాజులూరు: ద్వారపూడి, యానం రహదారిలో కాజులూరు మండలం కుయ్యేరు వద్ద బుధ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన పూర్తి వివరా లిలా ఉన్నాయి. యానాంకు చెందిన కట్టమర్రి సత్యమూర్తి తన బైక్‌పై ద్రాక్షారామ వెళుతు న్నాడు. కుయ్యేరు వద్దకు వచ్చేసరికి రోడ్డుపై నడచి వెళుతున్న ఒక వ్యక్తి అడ్డుగా రావటంతో షడన్‌బ్రేక్ వేశాడు. బైక్ పల్టీలు కొట్టడంతో సత్యమూర్తి గాయాల పాలయ్యాడు. స్థాని కులు గమనించి గాయాలపాలైన అతడిని యానం ఆసుపత్రికి తరలించారు.

ట్రాఫిక్ నిబంధనలతో ప్రాణాలకు రక్షణ



ద్రాక్షారామ ర్యాలీలో పాల్గొన్న ఎస్సై లక్ష్మణ్

రామచంద్రపురం రూరల్: ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలకు రక్షణ ఉంటుం దని ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ విద్యార్థులకు వివరించారు. ద్రాక్షారామ శ్రీచైతన్య స్కూల్‌లో బుధవారం నిర్వహించిన సేఫ్ ఇండియా ర్యాలీ కార్యక్రమంలో ఎస్సై ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ కుటుంబాల్లోని పెద్దలు ట్రాఫిక్ రూల్స్ పాటిం చేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తమ పెద్దలు పాటించేలా చూడా లన్నారు. అదే విధంగా తగిన వయసు రాకుండా విద్యార్థులు వాహనాలు నడిపేందుకు ప్రయత్నిం చకూడదని వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లీలా వంశీకృష్ణ, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి సుమతి, ప్రైమరీ ఇన్‌చార్జి నీలిమ పాల్గొన్నారు.

రేపటి నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

కపిలేశ్వరపురం: మండలంలోని గ్రామాల్లో శుక్ర వారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించను న్నట్టు తహసీల్దార్ చిన్నారావు బుధవారం ఓ ప్రక టనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 6న టేకి గ్రామంలో సదస్సు నిర్వహి స్తారు. 10న వల్లూరు, 11న నేలటూరు, 12న కాలేరు, 13న నిడసనమెట్ట, 16న వడ్లమూరు, 17న వెదురుమూడి, 18న నల్లూరు, 19న వాకతిప్ప, 20న అంగర, 21న కోరుమిల్లి, 23న కపిలేశ్వరపురం, 24న తాతపూడి, 26న మాచర, 27న కేదారిలంక, 30న అద్దంకివారిలంక, జనవరి 2న పడమర ఖండ్రిక గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుపుతారు. మాచర గ్రామంలో రైతు సేవా కేంద్రంలోనూ మిగిలిన అన్ని గ్రామాల్లోనూ గ్రామ సచివాలయాల్లోనూ ఉదయం 9 గంటలకు సదస్సులు ప్రారంభమవు తాయని తహసీల్దార్ చిన్నారావు తెలిపారు.

మండపేట మున్సిపల్ అధికారులు

కమిషనర్	9849905809
మేనేజర్	9849908186
డీఈ	9849769340
ఏఈ	9849906527
ఆర్వో	9849743832
ఆర్ఐ	7702155588
టీపీవో	9849986208
ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్	9849986209
ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్	9849639629
జేడీ పశు సంవర్ధక శాఖ	8985488562
హౌసింగ్ డీఈ	7093930423
హౌసింగ్ ఏఈ టౌన్	7093930491
రూరల్ సీఐ, టౌన్ ఇన్‌చార్జ్	9440796537
టౌన్ ఎస్సై	8332957926
లేబర్ ఆఫీసర్	9492555059
ఫైర్ ఆఫీసర్	9963727741
ఇన్‌చార్జ్ ఆర్టీవో	9154294653
పోస్టుమాస్టర్	08855231890
ఎక్సైజ్ సీఐ	9440902412
సబ్ రిజిస్ట్రారు	7093921407



రాయవరం ఛిపోలింగ్ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్డీవో అఖిల

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

రాయవరం: ఉభయ గోదావరి జిల్లాల ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు రాయవరంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సర్వం సిద్ధం చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 48వ నంబర్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం పోలింగ్ కేంద్రానికి పోలిం గ్ సిబ్బంది చేరుకున్నారు. అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బాక్సులు ఇతర పోలింగ్ మెటీరియ ల్‌తో వచ్చారు. పీవో, ఏపీవో, ఇతర పోలింగ్ సిబ్బంది కలసి బ్యాలట్ పేపర్లను కౌంటింగ్ చేసుకుని, పోలింగ్ మెటీరియల్ సరిచూసుకుని కేంద్రానికి చేరుకున్నారు. ఈ పోలింగ్ కేంద్రంలో 59 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 44 మంది పురుషులు, 15 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పోలింగ్ గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐదు గురు అభ్యర్థులు పోటీ పడుతున్న విషయం పాఠకులకు విదితమే. ఈ ఎన్నికకు గులాబి రం గు బ్యాలెట్ పేపరు వినియోగిస్తున్నారు. పోలింగ్ కేంద్రాన్ని రామచంద్రపురం ఆర్డీవో డి.అఖిల, తహసీల్దారు ఐపీ శెట్టితో కలిసి బుధవారం సందర్శించారు.

మండపేటలో..

మండపేట: టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికకు గురువారం పోలింగ్ నిర్వహించనున్నట్టు సహాయ ఓటరు నమోదు అధికారి, మండపేట తహసీల్దారు తేజేశ్వరరావు తెలిపారు. ఇందు కోసం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని ఆయన బుధవారం మీడియాకు చెప్పారు. స్థానిక మం డల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్ర ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ పోలింగ్ కేం ద్రం పరిధిలో 183 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో ఎవరికైనా ఓటరు స్లిప్ అందకపోతే ఆయా గ్రామాల్లోని వీఆర్వోలను లేక తహసీ ల్దార్ కార్యాలయంలో గానీ సంప్రదించాల న్నారు. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లేటపుడు ఓటరు స్లిప్‌తో పాటు ఏదైనా గుర్తింపుకార్డును తప్పనిసరిగా తీసుకెళ్లాలని సూచించారు.

పాఠశాల టాయిలెట్ సామగ్రి చోరీ



టాయిలెట్స్‌ను పరిశీలిస్తున్న అధికారులు

రాయవరం: మండలంలోని లొల్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళ వారం రాత్రి పాఠశాల టాయిలెట్ సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీనిపై పాఠశాల హెచ్‌ఎం కొవ్వూరి నాగిరెడ్డి బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మనబడి నాడు-నేడు పనుల్లో భాగంగా గత ప్రభుత్వంలో టాయిలెట్స్ నిర్మాణ పనులు చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు బాత్రూం తలుపులు బలవంతంగా తెరిచి, అందులో ఉన్న ఖరీదైన వాటర్ టాప్స్, ఇతర విలువైన సామగ్రిని చోరీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం నాగి రెడ్డి ఉదయం వచ్చి చూసుకుని, మండల విద్యాశాఖ అధికారులకు, స్థానిక పెద్దలకు తెలి యజేశారు. చోరీకి గురైన వస్తువుల విలువ సుమారు రూ.10 వేల వరకూ ఉంటుందని హెచ్‌ఎం నాగిరెడ్డి తెలిపారు. తెలిసిన వారే ఈ చోరీ చేసి ఉంటారని గ్రామస్తులు తెలిపారు. ఎం ఈవోలు పి.రామలక్ష్మణమూర్తి, వై.సూర్యనా రాయణలు వచ్చి చోరీకి గురైన టాయిలెట్స్‌ను పరిశీలించారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి




వెల్లలో రైతులకు భూసార పరీక్షా ఫలితాలను అందిస్తున్న వ్యవసాయ అధికారులు

రామచంద్రపురం రూరల్: రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని డీఆర్‌సీ ఏడీఏ రాజశేఖర్ రైతులకు సూచించారు. మండలంలోని వెల్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన రైతులకు రబీ పంటపై అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నత్రజని, యూరియా అధికంగా వినియోగించరాదన్నారు. భాస్వరం వాడకం తగ్గించాలని పొటాష్ తప్పనిస రిగా పంట తొలి దశ, ఈనె దశల్లో 30 కేజీలు వేయాలని సూచించారు. అదే విధంగా సూక్ష్మ పోషకాలు ముఖ్యంగా జింక్ తప్పనిసరిగా వాడాలని వివరించారు. ఏఈఏ రంగారావు మాట్లా డుతూ రైతులందరూ రబీ ముందస్తుగా వేయాలని, వెదజల్లాలనుకున్నప్పుడు విత్తనాలను తప్పనిస రిగా విత్తనశుద్ధి చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఎన్.సత్యప్రసాద్ మాట్లా డుతూ రైతులంతా తప్పనిసరిగా రబీ పంట నమోదు చేయించుకోవాలని, పంట ఇన్సూరెన్స్ ఎకరానికి రూ.635 సీఎస్‌సీ సెంటర్‌లో ప్రీమియం చెల్లించి నమోదు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సత్యనారాయణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

సమస్యలతో సహజీవనం

- పైపులైన్ పనిచేయక రోడ్డు మీదకు మురుగు
- ఊడిపోతున్న టైల్స్
- ఆవేదన చెందుతున్న టిడ్కో కాలనీ వాసులు

మండపేట: స్థానిక గొల్లపుంత కాలనీలో ప్రభుత్వం ఇచ్చిన టిడ్కో గృహాల్లోకి ఎందుకు వెళ్లామా భగవం తుడా అంటూ లబ్ధిదారులు రెండు చేతులూ ఎత్తి మొక్కుతున్నారు. అరకొర వసతులతో ఇక్కడి లబ్ధి దారులు జీవిస్తున్నారు. తాము ఎదుర్కొంటున్న చిన్నపాటి సమస్యలను కూడా పాలకులు గానీ, అధికారులు గానీ పరిష్కరించడం లేదని వారు పెదవి విరుస్తున్నారు. టిడ్కో ప్లాట్లలో గుమ్మాలు, తలుపులూ పుచ్చు పట్టి చెదలు చేరి దర్శనం ఇస్తున్నాయి. పై అంతస్తు నుంచి నీరు శ్లాబు లోంచి కిందకు ధారలా కారిపోతోంది. ఇంటి అందం కోసం వేసిన టైల్స్ ఊడిపోయి కళావిహీనంగా మారాయి. అయినా నివాసానికి వెళ్లిన పాపానికి మరోమార్గం లేక అక్కడే కాలం వెళ్లదీస్తున్నారు. ఆర్థిక స్థోమత ఉన్నవారు సొంత ఖర్చులతో మర మ్మతులు చేయించుకుని ఉంటున్నారు. ఓపిక లేని వారు అందులోనే సర్దుకు పోతున్నారు. కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్టుగా ఆ గృహాల్లో అనేక సమస్యలు తాండవిస్తున్నా కాలనీ వాసుల మొర ఆలకించే నాథుడే కరవయ్యాడు. ప్రజాప్రతి నిధులు అప్పుడప్పుడూ కాలనీకి వెళ్లి అన్ని వస తులు కల్పిస్తామని నమ్మించడం మినహా, ఆచరణ మాత్రం నీటి మీద రాత గానే మిగిలిపోతోందని లబ్ధిదారులు విమర్శిస్తున్నారు. కాగా రూ. 500 ప్లాట్ల వద్ద ఏ- 32 బ్లాకులో పైప్ లైన్లు, మ్యాన్ హోల్స్ పూర్తిగా మూసుకుపోయాయి. పైప్‌లైన్ నిం డిపోవడం వల్ల ఎటూ దారిలేక పై ప్లాట్లలోని వాడకం నీరు రోడ్డు మీదకు వచ్చి చేరుతోంది. ఆ మురుగు నీరు రోజుల తరబడి అక్కడే నిల్వ ఉండి పురుగులు, క్రిమికీటకాలకు ఆవాస కేంద్రమైంది. అవి ఇళ్లలోకి వెళ్లిపోతున్నాయని నివాసితులు ఆం దోళన చెందుతున్నారు. అంతేగాకుండా భరించలేని దుర్గంధం వ్యాపిస్తోందని పేర్కొంటున్నారు. నెల రోజుల క్రితం ఈ సమస్యను సంబంధిత అధికా రులకు ఫిర్యాదు చేశామని, నేటికీ వారు స్పందించ లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా టిడ్కో ఫ్లాట్ లలోని సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికా రులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



మ్యాన్ హోల్, పైప్‌లైన్ నుంచి ధారలా కారుతున్న వాడకం నీరు


అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

మండపేట: పట్టణంలోని ఏడిద రోడ్డులోని రాజీవ్ గృహకల్ప కాలనీలో నిర్మించిన ఆలయంలో బుధ వారం అభయాంజనేయ స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయం వద్ద హోమాలు,యాగాలు, విశేష పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ (రాజ బాబు) విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఏడిద కొత్తూరు, పట్టణంలోని భక్తులు అధిక సం ఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో 30వ వార్డు కౌన్సిలర్ మారిశెట్టి సత్యనా రాయణ, షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ మాజీ డైరె క్టర్ షేక్ అలీఖాన్‌బాబా వైఎస్సార్ సీపీ నాయకులు పెంకే గంగాధర్, మేడిశెట్టి సూర్యభా స్కరరావు, పమిడిపల్లి నానాజీ ఉన్నారు. ఆలయ కమిటీ సభ్యులు చిక్కం కొండ, బొక్కా శివ, మం డిపూడి చంద్రశేఖర్, సుంకర శ్రీను, కాలకూరి సత్తి బాబు, ఊలి శ్రీను, సీతంశెట్టి సత్యనారాయణ, గుత్తుల శివ, ఇళ్ల సత్తిబాబు, కేతిన శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తేరుకుంటున్న రైతులు



శీలలంకలో నీట మునిగిన వరి పనలను ఒడ్డుకు చేరుస్తున్న కూలీలు

కాజులూరు: ఫెంగల్ తుపాను ప్రభావంతో మూడు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలు నియోజకవర్గ గ్రామాల్లోని రైతులను తీవ్ర ఆం దోళనకు గురిచేశాయి. నియోజకవర్గ గ్రామాల్లో ఈ ఏడాది సుమారు 53 వేల ఎకరాల్లో సార్వా సాగు చేశారు. వర్షాల సమయానికి సుమారు 60 శాతం రైతులు పంట ఒబ్బిడి చేసుకోగా మరో 40 శాతం పొలాల్లో రైతులు మాసూళ్లు నిర్వహ ణలోనూ, ధాన్యం ఆరబెట్టే పనిలోనూ ఉన్నారు. వర్షాలు కాస్త తగ్గడంతో బుధవారం నియోజకవర్గ గ్రామాల్లో రైతులు నష్టనివారణ పనులు చేప ట్టారు. పొలాల్లో కోసి ఉంచిన వరి పనలను ఒడ్డుపై కళ్లాల్లోకి చేర్చి మాసూళ్లు నిర్వహిస్తున్నారు. పొలం గట్లపై రాశులుగా ఉంచిన ధాన్యాన్ని రైతులు వర్షాల సమయంలో తడిసిపోకుండా గడ్డి, బరకాలు కప్పించారు. ఇప్పుడు వాతావరణ కాస్త తెరపినివ్వడంతో గడ్డి, బరకాలు తొలగించి ఆరబె ట్టుకుంటున్నారు. అయితే పనలపైనా, ధాన్యం రాశులుగానూ ఉంచిన పంట తడిసి రంగుమారే ప్రమాదం ఉందని ప్రభుత్వం స్పందించి రంగు మారిన ధాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

హౌస్ హోల్డ్ సర్వే త్వరగా పూర్తి చేయాలి

ఆలమూరు: మండలంలోని జరుగుతున్న హౌస్ హోల్డ్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎం పీడీఓ ఎ.రాజు కోరారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమా వేశం జరిగింది. మండలంలో 18 గ్రామాల్లో 26,042 కుటుంబాలు ఉండగా ప్రస్తుతం 88 శాతం మేర సర్వే పూర్తయిందన్నారు. మిగిలిన కుటుంబాల సర్వేను ఈనెల 10 లోపు పూర్తి చేయాలని ఎంపీడీఓ రాజు కోరారు. సూపరిం టెండెంట్ ఎం.మెహెర్ ప్రకాష్, గ్రామ కార్యద ర్శులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలం కార్యదర్శులు

కపిలేశ్వరపురం-1	కె.శివచక్రవర్తి	9948970046
కపిలేశ్వరపురం-2	కె.పండు	9441818405
తాతపూడి	బ్రహ్మాజీరావు	9381725156
అంగర-1	ఆర్‌ఎంవీవీఎస్ ఈశ్వరరావు	9618861999
అంగర-2	మహమ్మద్ అలీ షేక్	9652244131
పడమర ఖండ్రిక	పి.సత్తిబాబు	9676273393
వెదురుమూడి	వై. శారద	8790515028
వల్లూరు	కె.సత్తిబాబు	9959545391
నేలటూరు	పి.మోహన్	8008707882
నిడసనమెట్ట	జి.విజయ్‌కుమార్	9550096513
వడ్లమూరు	పి.వెంకటేశులు	8919435971
నల్లూరు	పి.రమేష్	9618988149
కాలేరు	యు.సుప్రియ	7981281398
అచ్యుతాపురం	జి.దేవీప్రసన్న	550124927
టేకి	కె.రామకృష్ణ	9951480999
టేకి	ఎస్.శ్రీనివాసు	8978306474
కేదారిలంక	కె.యశ్వంత్‌కుమార్	7780276777
మాచర	జి.చినబాబు	99853 84544
కోరుమిల్లి-1	ఆర్‌ఎస్‌వీ కామేశ్వరరావు	908852108
కోరుమిల్లి-2	కె.శంకరమూర్తి	9502121667
నాగులచెరువు	కె.యశ్వంత్‌కుమార్	7780276777
వాకతిప్ప	పి.వెంకటేశులు	8919435971
అద్దంకివారిలంక	జి.చినబాబు	9985384544

అధికారుల ఫోన్ నంబర్లు

కపిలేశ్వరపురం మండలం

దొరరాజు	సీఐ,మండపేట రూరల్	9440796537
డి.రవికుమార్	ఎస్సై, అంగర పోలీస్ స్టేషన్	9440900770
సాయి చంద్రిక	ఏఈ డ్రైయిన్స్, రామచంద్రపురం	8886066939
వై.వెంకటేశ్వరరావు	డిప్యూటీ ఈఈ, ఆర్అండ్ బీ, రామచంద్రపురం	9440818285
వి.వెంకటరమణ	ఏఈ, ఆర్అండ్‌బీ, మండపేట సబ్ డివిజన్	9440818537
జి.దుర్గాప్రసాద్	ఏపీఎం, ఐకేపీ	9652304198
డేవిడ్‌రాజు	ఎఫ్‌డీఓ, మత్స్యశాఖ	9948029350
కె.రవికిరణ్	ఏపీఓ, ఎస్‌ఆర్‌ఈజీఎస్	7702072981
డీవీ రాఘవులు	మండల ఇంజినీరింగ్ అధికారి	9966526720
కామేశ్వరరావ	ఎండోమెంట్ అధికారి	9908792945
భాస్కరరావు	మేనేజర్, ఆర్టీసీ, ఆర్సీపురం డిపో	7382825536
కేడీఎస్ఎస్‌కుమార్	మేనేజర్, ఆర్టీసీ, రావులపాలెం డిపో	9959225537
వెంకటేశ్వరరావు	ఏఎస్‌డబ్ల్యూఓ, సోషల్ వెల్ఫేర్	9492168780
కె.శివనాగమల్లేశ్వరరావు	కార్మికశాఖ అధికారి	9492555059
డీఎస్ఎన్ మూర్తి	ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్	9849352664
నాగేశ్వరరావు	ఎక్సైజ్ సీఐ ఆలమూరు	9701287828
కోటేశ్వరరావు	ఉద్యాన శాఖాధికారి	8712625210

టీకాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఆలమూరు: నిర్ణీత సమయంలో విధిగా టీకాలు వేయించడం ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భి ణులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు సువర్చలాదేవి, పి.భవానీశంకర్ అన్నారు. ఆయా పీహెచ్‌సీల పరి ధిలోని సబ్ సెంటర్లతో పాటు ఆలమూరు ప్రభుత్వ ఆస్పత్రిలో హెల్త్ సిబ్బంది బుధవారం చిన్నారులకు టీకాలు అందజేశారు. ఎంపీహెచ్‌ఈఓ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవీవీ రాజా, బి.సూర్య నారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి.ఉమ, ఆర్.బాలామణి తదితరులు వైద్యసేవలను పర్యవేక్షించారు. పినపళ్ల, చింతలూరు, పెనికేరు, చొప్పెల్ల, చెముడులంక, మడికి, గుమ్మిలేరు గ్రామాల్లో చిన్నారులకు టీకాలు వేశారు.